

# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 24 - సెప్టెంబర్ - 2026 : పేజీలు 8


## మవాటూరు, నాగళూరు గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ తనిఖీ

○ రీ-సర్వే పనుల వేగవంతానికి ఆదేశాలు ○ జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్




**పెనుకొండ సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** శ్రీసత్యసాయిజిల్లా జాయింట్ కలెక్టర్ పెనుకొండ డివిజన్ పరిధిలోని మవాటూరు నాగళూరు గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో

మిగతా 2లో

# నేతల బూచి చూపి... ఇందునగర్ లో "భో మాయ"!!



తప్పుడు మార్గం, అక్రమ సంపాదనకు నేతాధికారులు చేయూతనందిస్తే ఇంకేముంది. ఎవరి భూమైన వారిదే. వారు చెప్పింది వినాల్సిందే. కాదు కూడదు అంటే రాత్రికి రాత్రే ఒకే భూమికి రెండు మూడేసి రిజిస్ట్రేషన్లు అయిపోతాయి ఉదాహరణకు . అనంతపురం రూరల్ ప్రాంతంలోని ఇందు నగర్‌లో భో మాయ ఒకటి బయటపడింది. సర్వే నంబర్ 135/13 లో చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులకు నేతల పేరుతో బూచి చూపి తిప్పలు పెడుతున్నారనే ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. అసలు ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులే, తర్వాత వక్రమార్కులకు సహకరిస్తూ రెండోసారి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




✦ చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసినా తప్పని తిప్పలు ✦ వక్రమార్కులకు సహకరించిన రిజిస్ట్రేషన్ అధికారులు ✦ ఫలితాలివ్వని పీజీఆర్ఎస్ ఫిర్యాదులు ✦ ఇది సర్వే నంబర్ 135-13 లో అనుచర "మేత" మాయలు

**అనంతపురం, సెప్టెంబర్ 23 మనంన్యూస్:** చట్టబద్ధంగా డబ్బు చెల్లించి కొనుగోలు చేసినా, తమ భూములను కాపాడుకోలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. దీనిపై బాధితులు సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ లో జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇదంతా సదరు నేత అనుచరుల "మేత" మాయలే అని బహిరంగంగా ఆరోపణలు ఉన్నాయి. ఈ భూ'మాయలో తొలిత ఓ ముఖ్య ప్రజా ప్రతినిధి అనుచరులు కాలు పెట్టి కాజేయాలనే ప్రయత్నం చేశారని తెలిసింది. భూయజమాని మరణించిన అనంతరం నిర్మించిన గోరికి శిలా ఫలకంలో ఉన్న పేరును సైతం తొలగించి

మిగతా 2లో

ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో

# పంటల సాగు చేపట్టాలి



జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో (ప్రైమరీ సెక్టార్) పై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సమీక్ష నిర్వహించారు. ముందుగా గత ప్రైమరీ సెక్టార్ సమావేశంలో చర్చించిన అంశాలపై వివిధ శాఖ అధికారులు తీసుకున్న చర్యలను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో అందిస్తున్న కొర్రలు, జొన్నలు, ఉలవలు, అలసందలు, పెసలు లాంటి ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో పంటల సాగు సాగు చేపట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్‌వరకు 275.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 176.1 మిల్లీమీటర్ల నమోదై 36 శాతం తక్కువ వర్షపాతం కురిసిందని, జిల్లాలో మూడు రోజుల నుంచి వర్షాలు వచ్చి సెప్టెంబర్ నెలలో మాత్రం సాధారణ వర్షపాతం వచ్చిందని, జిల్లాలో 3,43,394 హెక్టార్లలో పంటలు సాగు చేపటాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,78,407 హెక్టార్లలో సాగై 81 శాతం పంటలు సాగు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగంచేసుకొని మిగిలిన హెక్టార్లలో కూడా పంటలు సాగులోకి తీసుకురావాలని, పశుగ్రాసం కొరత లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ-పంట డిజిటల్ క్రాప్ సర్వే 98 శాతంపైగా పూర్తి కాగా, నెలాఖరులోగా పూర్తిగా చేపట్టాలన్నారు. జిల్లాలో 302 రైతు సేవా కేంద్రాల పరిధిలో హాఫ్ మూన్ మోడల్ లో కేటాయించిన పంటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.నినో పరిస్థితులు నేపథ్యంలో ఆయాశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, సిరికల్చర్, పశుసంవర్ధక శాఖ, ఏపీఎంఐపీ, ఏపీసీఎన్ఎఫ్, మార్కెటింగ్, ఫిషరీస్, మార్క్ఫెడ్, డిఆర్డిఏ, డ్వామా,

మిగతా 2లో

# సిద్ధాపురంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఈ-పంట నమోదు వేగవంతం చేయాలి.. రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలి





**బుక్కపట్నం, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** బుక్కపట్నం మండలం సిద్ధాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా పర్యటించి ప్రభుత్వ సేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలును పరిశీలించారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ఆయా శాఖల పనితీరును సమీక్షించారు. అనంతరం గ్రామ సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. గ్రామ సచివాలయంలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, పిటిషన్ల పరిష్కారం, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తదితర వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలను సకాలంలో అందించాలని సిబ్బందిని ఆదేశించారు. రైతు భరోసా కేంద్రంలో రైతులకు అందిస్తున్న విత్తనాలు, ఎరువుల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి



కొరత లేకుండా చూడడంతో పాటు ఈ-పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. విలేజ్ క్లినిక్‌ను సందర్శించిన కలెక్టర్ వైద్య సేవలు, ఉచిత మందుల నిల్వలను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు అవసరమైన ఆరోగ్య సలహాలు అందించాలని, ప్రయోగశాల పరీక్షల సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న

మిగతా 2లో

## చెత్తతో సేంద్రియ ఎరువు తయారీకి చర్యలు



**కణేకల్, సెప్టెంబరు 23 మనంన్యూస్:** కణేకల్ గ్రామపంచాయతీ పరిధిలోని చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి విజయసింహారెడ్డి, ఉప మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు షేక్షావలి, చంద్రమౌళి బుధవారం సందర్శించారు. కేంద్రంలో సేంద్రియ ఎరువు తయారీ ప్రక్రియను పరిశీలించి, సక్రమంగా నిర్వహించేందుకు పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సేంద్రియ ఎరువు తయారీలో భాగంగా మొదటి దశ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. రెండో దశలో భాగంగా సిద్ధం చేసిన ఎరువును షెడ్డు లోపలికి తరలించాలని పంచాయతీ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. షెడ్డు చుట్టూ ఉన్న ప్రహరీని పటిష్టంగా భద్రపరచడంతో పాటు, ఎరువు తయారీకి అవసరమైన వానపాములను సమకూర్చుకోవాలని సూచించారు. సేంద్రియ ఎరువు తయారైన అనంతరం అవసరమైన రైతులు కొనుగోలు చేసుకుని తమ పంట పొలాల్లో వినియోగించాలని, తద్వారా నేల సారాన్ని పెంచుకుని పంట దిగుబడిని మెరుగుపరుచుకోవచ్చని ఎంపీడీఓ విజయసింహారెడ్డి తెలిపారు.



## అమరాపురం విద్యుత్ శాఖ ఇంచార్జి ఏఈగా సంజీవప్ప



**అమరాపురం,సెప్టెంబర్ 23,మనంన్యూస్:** అమరాపురం మండలశీ విద్యుత్ శాఖ ఇంచార్జి ఏఈగా సంజీవప్ప బుధవారం బాధ్యతలను చేపట్టారు.అమరాపురం ఏఇ కార్యాలయం సిబ్బంది సంజీవప్పకు ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏఇ సంజీవప్ప మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు, రైతులకు విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండి మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తామన్నారు.కావున మండల ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బందికి తమవంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా ఏఇ కోరారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్, అమరాపురం లైన్మెన్ జయకుమార్, వెంకట్, సిబ్బంది గోవిందరాజు, రాము పాల్గొన్నారు.

## వృత్తి విద్యపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన



**గాండ్లపెంట సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా పారిశ్రామిక సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా పరిశీలించి నేర్చుకోవడం ద్వారా ప్రత్యక్ష అనుభవం పొందారని తెలిపారు. రిటైల్, ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్ కోర్సులు భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.విద్యార్థులు అనంతపురంలోని కియా షోరూం, అనంత పీవీసీ పైప్స్ ఫ్యాక్టరీ, డి-మార్ట్, సైన్స్ మ్యూజియంను సందర్శించి ఆయా రంగాల్లోని కార్యకలాపాలు, ఉత్పత్తుల తయారీ, విక్రయ విధానాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పొందారు. ఇలాంటి సందర్శనలు విద్యార్థుల్లో ఆచరణాత్మక పరిజ్ఞానంతో పాటు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తాయని ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు డి. రజిత (రిటైల్), ఎస్.కుమారి(ఎలక్ట్రానిక్స్), ఎం.వెంకటేశ్వర్లునాయక్ (ఆటోమోటివ్), ఉపాధ్యాయులు పీటీఎం మురాద్ షావలి, టీ. రాజారత్నం, రాణి పాల్గొన్నారు.

# ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

72 నూతన 104 ఎంఎంయూ వాహనాలకు శ్రీకారం..

చెరువు సుందరీకరణపై సమీక్ష

**ధర్మవరం, సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఈ నెల 25, 26 తేదీల్లో విస్తృతంగా పర్యటించ నున్నారు. ప్రజారోగ్యం, సంక్షేమం, మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. 25న ఉదయం 10 గంటలకు అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్ వద్ద 72 నూతన 104 మొబైల్ మెడికల్ యూనిట్లను మంత్రి ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కళాజ్యోతి సర్కిల్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవకార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులనులబ్ధిదారులకు పంపిణీ చేయ నున్నారు. 26న ఉదయం 9 గంటలకు ఎల్.సి.కె. పురంలో నిర్మించనున్న సద్భావన భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఉదయం 10 గంటలకు పుట్టపర్తిలో పాత్రికేయుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ధర్మవరం చెరువు సుందరీకరణపై అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. చెరువు అభివృద్ధికిసంబంధించిన ప్రతిపాదనలు, ప్రణాళి కలపై చర్చి ంచనున్నారు. సాయంత్రం 5 గంట లకు కళాజ్యోతి సర్కిల్‌లో నిర్వహించే కళాజ్యోతి శతవర్షోత్సవవేడుకల్లో పాల్గొంటారు.రెండు రోజుల పర్యటనలో ప్రజారోగ్య సేవల విస్తరణతో పాటు సంక్షేమం,పట్టణ మౌలిక వసతులు, చెరువు సుంద రీకరణతదితరఅంశాలపైమంత్రిసమీక్షించ నున్నట్లు మంత్రికార్యాలయం ఒక ప్రకటనలు తెలిపారు.

## సిద్ధాపురంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సౌకర్యాలపై ఆరాతీశారు. నాడు-నేడు పనులపురోగతి, విద్యా కానుక, మధ్యాహ్న భోజన నాణ్యతను పరి శీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సంద ర్శించిన కలెక్టర్‌చిన్నారులహాజరు, ఆరోగ్యపరిస్థితులు,పౌష్టికాహార పంపిణీ వివరాలను తెలుసుకున్నారు.చిన్నారుల్లో పోషకాహార లోపంతలెత్తకుండాప్రత్యేకశ్రద్ధ వహించాలని సిబ్బందికిసూచించారు.ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలం దరికీ పారదర్శకంగా, సమర్థవంతంగా అందాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సంబంధిత అధికారులను హెచ్చరించారు



## పాత్రికేయుడు చెన్నకృష్ణారెడ్డి మృతి



**బత్తలపల్లి, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** బత్తలపల్లి కి చెందిన సీనియర్ పాత్రికేయుడు వై.చెన్నకృష్ణారెడ్డి మృతి చెందాడు. బుధవారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచినట్లు బంధువులు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. పలు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించిన ఫలితం లేకుండా పోయింది. బుధవారం స్వగృహంలోనే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వార్త దినపత్రికలో సుదీర్ఘంగా ఆయన పను పని చేస్తూ ఎన్నో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే మార్గం చేశారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాళులు...ఈ విషయం తెలుస్తున్న ధర్మవరంమాజీఎమ్మెల్యేకేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చెన్నకృష్ణారెడ్డి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైకాపా జిల్లా నాయకుడు గుర్రంశ్రీనివాస్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ జయరాంరెడ్డి, మాజీ మండల కన్వీనర్బగ్గిరిబయపురెడ్డి, కోటిసురేష్, కోటినరేష్,చల్లాకృష్ణ పాల్గొన్నారు.

# మవాటూరు, నాగళూరు గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ తనిఖీ

గురువారం పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా రీ-సర్వేలో ఎదురవుతున్న ఉమ్మడి ఎల్‌పీఎంల విభజన పనుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి ఒక్కరి స్థలానికి స్పష్టమైన హద్దులు నిశ్చయించి, డిజిటల్ రికార్డులను పక్కాగా సవరించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా జాయింట్ కలెక్టర్ స్థానిక రైతులతో నేరుగా మాట్లాడారు. రీ-సర్వే సమయంలో భూమి హక్కులు,ఖాతాల విభజనలోఎదుర్కొంటు సమస్యలనుఅడిగి తెలుసు కున్నారు. రీ-సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి కావడానికి మరియు సరిహద్దు వివాదాలు త్వరగా పరిష్కారం కావడానికి రైతులందరూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం క్షేత్రస్థాయి రెవెన్యూ, సర్వే సిబ్బందితో సమావేశమై జాయింట్ ఎల్‌పీఎం ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తగిన సూచనలు జారీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్‌కుమార్ , పెనుకొండ తహశీల్దార్ స్వాతి , గ్రామ సర్వేయర్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు మరియు ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# నేతల బూచి చూపి.. ఇందునగర్ లో "భో మాయ"!!

అటు ప్రజలను ఇటు అధికారులను మోసం చేస్తున్నారని తెలుస్తుంది. 1997 లోనే ఆ ప్రాంతంలో ఇందునగర్ ఏర్పాటయింది. 2001-2005 మధ్యలో ఎంతమంది ప్రజలు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. అయితే ఈ మొత్తం తతంగం వెనుక ముఖ్య రాజకీయ నాయకులు ఉన్నారన్న ఆరోపణలువినిపిస్తున్నాయి. అందువల్లే నటఒకే భూమికి ఇద్దరేసి యాజ మానులు వచ్చేలా, కోర్టు కాంప్రమైజ్ డిగ్రీలను అడ్డంపెట్టి మరోసారి రిజిస్ట్రేషన్తో అమ్మకాలు జరపడం సామాన్య వ్యక్తులకు సాధ్యం కాదని, ముఖ్యుల హస్తం వల్లే ఇదంతా జరిగిందని పలువురి ఆరోపణ. ఈ వ్యవహారంపై కలెక్టర్ స్థాయిలో విచారణ జరిపి, అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, బాధితులకు న్యాయం చేయాలని పలువురు బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే విషయంపై బాధితులు ఎప్పుడు పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా, ఏ దినపత్రికలో కథనాలు వచ్చిన కొందరు పోలీసు వారిచే ఓ రకమైన బెదిరింపులు కూడా పాల్పడుతున్నారని తెలిసింది . ఈ భూమికి సంబంధించి వారికి వెనకుండి మద్దతుగా చక్రం తిప్పుతున్న ఆ నేత ఎవరు? ఎవరు అన్నది అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మనం మరికొన్ని కథనాల్లో వివరించి ప్రయత్నం చేస్తుంది.

## ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో పంటల సాగు చేపట్టాలి

తదితర శాఖల పరిధిలో ఆయా కార్యక్రమాల ప్రగతి, అభివృద్ధి గురించి జాయింట్ కలెక్టర్ సమీక్ష చేశారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలురెడ్డి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిసిఓ అరుణకుమారి, డిఎస్ఓ శోభారాణి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శైలజ, ఉద్యాన శాఖ అధికారి రత్నకుమార్, ఏపీసీఎన్ఎఫ్ ఎస్పీఎం డా.నవీన్, జిల్లా ఫిషరీస్ అధికారి విజయకృష్ణ, ఆత్మ పిడి, మార్కెటింగ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆధార్ నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రాయదుర్గం, సెప్టెంబరు 23 మనంన్యూస్:** రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో ఈ నెల 23వ తేదీ నుంచి అక్టోబరు 9వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పురపాలక సంఘం కమిషనర్ ఓ ప్రకటనను విడుదల చేసారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల సౌకర్యార్థం పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.రాయదుర్గంలోని పీవీఆర్ పాఠశాల, భావన పాఠశాల, వెంకటేశ్వర కళాశాల, బాలుర జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఆధార్ నమోదులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కేంద్రాల ద్వారా సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ఆధార్ నమోదు, వివరాల నవీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# స్థానిక ఎన్నికల్లో విజయ డంకామోగిద్దాం : విభేదాలు వీడి పార్టీకి పనిచేద్దాం




- అందరూ ఏకతాటి నడిచి సర్పంచులను గెలిపించుకుందాం
- మండలంలో అన్ని స్థానాలు గెలిచి పయ్యావుల సోదరులకు కానుకగా ఇద్దాం
- టిడిపి జిల్లా నాయకులు వైబి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య తగ్గుపర్తి రాధాకృష్ణ

**బెలుగుప్ప సెప్టెంబర్ 23 మనంన్యూస్:** స్థానిక ఎన్నికల్లో విజయ దంక మోగిద్దామంటూ విభేదాలు వీడి సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులను గెలిపించి విజయ దంకా మోగించి మన నాయకుడు పయ్యావుల సోదరులకు కానుకగా ఇద్దామంటూ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వైబి మల్లికార్జున, పెద్దతిప్పయ్య తగ్గుపర్తి రాధాకృష్ణులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దతిప్పయ్య మాట్లాడుతూ అధినాయకత్వం ఆదేశాల మేరకే మనమందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఎవరైతే పార్టీకి పనిచేయకపోతే వారిపై కచ్చితంగా అధిష్ఠానం క్రమశిక్షణ చర్య తీసుకుంటుందన్నారు. వైసీపీ పార్టీ దుర్మార్గమైన పార్టీ అని, పంచాయతీ ని వైసిపి నాయకులకు కట్టబెడితే ఆ పంచాయతీ అభివృద్ధి సాధించదన్నారు.. ఇప్పటికే మండలంలో ని చాలా గ్రామాల యందు నూటికి 90% అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మండలంలో ఉన్న 19 పంచాయతీలను మనమే గెలుచు కోవాలని ఆయన నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. అధిష్ఠానం నిర్ణయం మేరకే ఆ అభ్యర్థిని మనమందరం ముందుండి గెలిపించు కోవాలన్నారు. ప్రతి ఒక నాయకుడు కార్యకర్త ఏకతాటిపై నడిచి మన అభ్యర్థులను గెలిపించు కుందామన్నారు. రాబోయే రోజుల్లో ఎంపీటీసీ, జడ్పిటిసిలనుకూడాఏకగ్రీవంగా గెలిపించుకుందాం మ న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండలకన్వీనర్‌సునీల్, మాజీ కన్వీనర్ జిల్లా నాయకులు నరసాపురం ప్రసాద్, ఆవులన్న సింగల్ విండోప్రెసిడెంట్‌నారాయణస్వామి, ఆవులన్న మాజీసర్పంచ్‌రామ్మోహన్ చౌదరి, గంగవరం గ్రామానికి చెందిన మారుతి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరాపురం రాధికా ట్రేడర్స్‌కు వి - గార్డు ఎస్టీమ్ క్లబ్ అవార్డు

– జార్జియోలో అవార్డు అందుకున్న యజమాని మారుతి ప్రసాద్ తనయుడు సచిన్



**అమరాపురం, సెప్టెంబర్ 23,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని రాధికా ట్రేడర్స్ కు అంతర్జాతీయ అవార్డు దక్కడం పట్ల మండల ప్రజలు తమ హర్షం వ్యక్తం చేసారు. మారుమూల ప్రాంతమైన శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురంలో రాధికా ట్రేడర్స్‌లో అత్యధిక శాతం వి - గార్డ్ కంపెనీకి సంబంధించిన ఎలెక్ట్రికల్ వివిధ రకాల పరికరాలను వినియోగదారులకు సేల్స్ చేయడంతో అత్యధిక శాతం బిజినెస్ (ట ర్నోవర్) చేసి మొదటి స్థానంలో నిలిచిన రాధికా ట్రేడర్స్ యజమాని పిఎస్ మారుతి ప్రసాద్ సేవలను గుర్తించిన వి - గార్డ్ కంపెనీ యాజమాన్యం జార్జియోలో ఉత్తమ అవార్డును ప్రకటించడంతో మారుతి ప్రసాద్ రెండవ తనయుడు సచిన్ అందుకున్నారు.ఈ సందర్భంగా రాధికా ట్రేడర్స్ యజమాని పిఎస్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఈ ఉత్తమ అవార్డు దక్కేలాదుకు కృషిచేసిన యావన్మంది వినియోగదారులకు, వి - గార్డ్ కంపెనీ ప్రతినిధులకు అయన పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# రబీ సాగులో గ్రామ స్థాయిలో సమన్వయంతో పని చేయండి

- తొలకరి వర్షాలను సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహన
- వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయంతో కార్యాచరణ

**బెలుగుప్ప సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** బెలుగుప్ప మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో లక్ష్మీనారాయణ , మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ మరియు వెటర్నరీ డాక్టర్ మంజునాథ్ ఆధ్వర్యంలో వ్యవసాయ , ఉద్యానవన మరియు పశుసంవర్ధక శాఖ గ్రామస్థాయి అధికారులకు సమన్వయ సమావేశం మరియు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా వచ్చిన వర్షాలకు కారణంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఖాళీగా ఉన్న భూముల్లో 80 శాతం రాయితీతో ప్రత్యామ్నాయ పంటలైన ఉలవ, కంది ,పెసర ,కొర్ర తదితర పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులకు అందరూ తెలియజేయాలని సూచించారు. అలాగే పి ఎం డి ఎస్(ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్) గురించి రైతులకు అవగాహన కల్పించి తప్పక సాగు చేయించి, రైతులకు ఆదాయాన్ని కల్పించాలని కోరారు. పిఎండిఎస్ లో మిశ్రమ పంటల సాగు చేయడం వలన నేలకు ఆరోగ్యంతో పాటు నేల సారవంతం అవుతుంది అని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఎల్ ని నో పరిస్థితుల కారణంగా ప్రస్తుతం గ్రామాలలో ఉన్న పశువులకు కావాల్సిన పశుగ్రాసం అందుబాటులో ఉందా



లేదా అని గ్రామస్థాయి సిబ్బందిని అడిగి రాబోవు కాలంలో పశుగ్రాసం కొరకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ప్రస్తుతం వేసే ప్రతి పంటను ప్రకృతి సేద్యం పద్ధతిలో నేలలో వేసే ప్రతి విత్తనాన్ని విత్తన బంతులుగా తయారుచేసి పొలంలో విత్తుకోవాలి అని తద్వారా విత్తనం మొలక శాతం పెరిగి పంట ఏపుగా పెరగడానికి ఆస్కారం ఉంటుందని ఏపీ సీఎం ఆఫ్ సిబ్బంది నాగరాజు తెలిపారు. ఏపీవో మురళి మాట్లాడుతూ సాగు చేయని భూముల నందు హాఫ్ మూన్ మోడల్ పద్ధతి ద్వారా వర్షం ద్వారా వచ్చే ప్రతి నీటి బొట్టును కూడా భూమిలో ఇంకే విధంగా చేయాలని తెలిపారు. ఇందుకోసం గ్రామస్థాయిలో అవసరం ఉన్న రైతులను గుర్తించి వారి పొలాలలో హాఫ్ మూన్ మాడల్ అమలు చేయాలని తెలిపారు. ఆఖరిగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో వ్యవసాయ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ సరైన సలహాలు సూచనలు రైతులకు అందిస్తూ ప్రస్తుత ఎల్ ని నో క్లిష్ట సమయాలను అధిగమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు కిరణ్ కుమార్ రెడ్డి ,మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్, మండల పశుసంవర్ధక శాఖ అధికారి మంజునాథ్, ఏపీవో మురళీకృష్ణ మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ పశు సంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ ఎంపీపీ ఎంపీటీసీల పదవికాలం పూర్తి

– ఘనంగా సన్మానించిన ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది



**అమరాపురం, సెప్టెంబర్ 23,మనంన్యూస్:** జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల పదవి కాలం సెప్టెంబర్ 23న బుధవారం ముగిసిన విషయం తెల్సిందే. అమరాపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు బుధవారం స్థానిక ఎంపీడీఓ డి. రామారావు ఆధ్వర్యంలో ఎంపీపీ ఆర్. ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీలు నారాయణగౌడ, హనుమంతరాయప్ప, కెంచప్ప తదితరులకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘశీ అధ్యక్షుడు ఎన్. గణేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను సన్మానించి అభినందించి వీడ్కోలు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆధ్వర్యంలో విందు భోజనం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ బి. హనుమంతు,ఏఓ మంజునాథ్, ఎంఇఓ పి. సత్యనారాయణ,డెప్యూటీ ఎంపీడీఓలు ఎంఎల్ఎన్ మూర్తి, ప్రసాద్,ఏపిఓ శివన్న, బిఎస్టీ బంగారుపాళ్యం హనుమంతరాయ,, మండల పిఆర్ ఏఇ మంజునాథ్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఇ మనోహర్,అంగన్వాడీ సూపర్ వైజర్ సన్నక్క,మండలంలోని ఎంపీటీసీలు,ఎంపీపీ కార్యాలయం ఏఓ ఆరాధ్య,పంచాయతీకార్యదర్శులు,ఎంపీడీఓకార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# అమరాపురం చెరువుకు కృష్ణ జలాలను నింపి ఆదుకోండి

- కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు శంకుస్థాపనాలకే పరిమితమా?
- మండల సర్వసభ్యుల సమావేశంలో సభ్యులు ప్రశ్నల వర్షం



**అమరాపురం, సెప్టెంబర్ 23,మనంన్యూస్:** కరువు కాటకాలకు నిలయమైన, మారుమూల ప్రాంత మైన అమరాపురం చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలను నింపి రైతాంగాన్ని, యావత్ ప్రజానికాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా ఎంపీటీసీ సభ్యులు కోరారు. అమరాపురంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశభవనంలో బుధవారం స్థానిక ఎంపీపీ ఆర్. ఈరన్న అధ్యక్షతన మండల సర్వసభ్యుల సమావేశాను నిర్వహించారు. తొలుత మండలంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను స్థానిక ఎంపీడీఓ రామారావు సభా ముఖంగా చదివి వినిపించారు. ఈ సందర్భంగా తమ్మడేపల్లి ఎంపీటీసీ నారాయణగౌడ్ మాట్లాడుతూ. ప్రస్తుతం మండలంలో నెలకున్న తీవ్ర వర్షాభావ కరువు పరిస్థితుల కారణంగా అధ్యధిక శాతం సాగులో ఉన్న వక్క తోటలు నేలకొరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనేస్పందించిఅమరాపురంమండలంలోని చెరువులకు కృష్ణ జలాలను నింపి ఆదుకోవాల్సిందిగా అయన కోరారు.ఈసమావేశానకు ముఖ్య అతిథులుగా మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుస్వామి, అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం అధ్యక్షుడు ఎన్. గణేష్ లు హాజరయ్యారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఎంతో హంగు ఆర్భటాలతో శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించాకుండా కాలయాపన చేస్తున్నారని అయన సభా దృష్టికి తీసుకొచ్చి ప్రశ్నించారు. దీనికి ప్రత్యేక్షశీ వైసీపీ ప్రభుత్వ పాలనలో అమరాపురం నుండి వరుపసముద్రం మీదుగా కర్ణాటక బార్డర్ వరకు మంజూరైన ఆర్ అండ్ బి రోడ్డు ఏర్పాటుకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు, అధికారులు కలిసి శంకుస్థాపన చేసి సుమారుగా రెండు నెలలు గడుస్తున్ననూ నేటికీ రోడ్డు పనులు ప్రారంభించ లేదని, అదేవిధంగా మండల కేంద్రమైన అమరాపురం బస్ స్టాండులో ఎంపీ నిధులతో ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ తదితరులు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్ననూ పట్టిం చుకునే నాథుడేకరువయ్యారని ఎంపీటీసీ తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు.మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్, ఎంఇఓ పి. సత్యనారాయణ, ఏపిఓ శివన్నలతో పాటు మండలంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు మాట్లాడు వారివారి శాఖల పరిధిలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి పనులు పట్ల వారు వివరించారు.ఈ సమావేశంలో స్థానిక తహసీల్దార్ బి. హనుమంతు,వైస్ ఎంపీపీకృష్ణమూర్తి,ఎంపీటీసీలు నారాయణ గౌడ, హనుమంతరాయ, కెంచప్ప, తదితరులు మండలంలోనిఅన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామాల్లో స్వచ్ఛ పథం నిర్వహించండి

– పారిశుధ్య సిబ్బంది కార్మికులకు ఘన సన్మానం

– గుడిబండ ఎంపీడీఓ డాక్టర్ కేశవరెడ్డి



**గుడిబండ, సెప్టెంబర్ 23, మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని ప్రతి గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా నిర్వహించాల్సిందిగా గుడిబండ ఎంపీడీఓ డాక్టర్ పి. కేశవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర సిబ్బంది,పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్డు పక్కన ఉన్న చెత్త కుప్పల తొలగింపు, పేరుకు పోయిన వ్యర్థాల నిర్మూలన, వ్యర్థాల వర్గీకరణ (సెగ్రిగేషన్), వర్గీకరించిన వ్యర్థాలను ఎస్ డబ్ల్యుపిసి లకు లేదా ఇతర గుర్తించిన ప్రదేశాలకు తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.బెస్ట్ స్వచ్ఛ పథం జరిగిన వాటి తాలూకు బిఫోర్ అండ్ ఆఫ్టర్ ఫోటోగ్రాఫ్ కలెక్ట్ చేసి, డాక్యుమెంట్ చేసి, షేర్ చేయాలన్నారు.అందరు పీడీఓలు తమ లాగిన్ లలో స్వచ్ఛ పథం జరిగిన వివరాలు కె ఎం ఎస్ కవర్డ్ , మానవవర్ ఇన్వాల్వెడ్, గర్బేజ్ క్లీర్డ్ ఇన్ టోన్స్ ,బిఫోర్,ఆఫ్టర్ ఫోటోగ్రాఫ్ లతో అప్డేట్ చేయాలన్నారు.ఖచ్చితమైన వివరాలను మాత్రమే నమోదు చేయాల్సిందిగా ఎంపీడీఓ కేశవరెడ్డి పలు సూచనలు, సలహాలునిచ్చారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీఓ నాగరాజు నాయక్, స్వచ్ఛ పథం సిబ్బంది,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కర్షకుల కన్నీళ్లు తుడవండి...కార్పొరేట్ సంస్థలకు కాదు..!

- రైతుల కన్నీరు... ప్రభుత్వానికి కనిపించడంలేదా...?
- నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి
- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.7 లక్షలు చెల్లించాలి: సీపీఎం డిమాండ్
- కరువు మండలాల్లో.. రైతు చేసిన అప్పులు మాఫీ చేయాలి



**ధర్మవరం సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** ప్రకృతి వైపరీత్యాలతో పంటలు కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని... నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు నిబంధనల ప్రకారం రూ.7 లక్షల పరిహారం అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దడాల సుబ్బారావు, రాంగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కరువు బృందాల పర్యటనలో భాగంగా బుధవారం ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామంలో రైతు ప్రభాకర గౌడ్, మహిళా రైతు మైత్రి సాగు చేసిన నష్ట పోయిన వేరుశనగ, కంది పంటలను సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దడాల సుబ్బారావు, రాంగోపాల్‌రెడ్డి, రైతు సంఘం ప్రతినిధులు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న పరిశీలించారు. ఖరీఫ్‌లో ఎండిపోయిన వేరుశనగ, కంది పంట లతో పాటు దీర్ఘకాలిక పండ్ల తోటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంటల పరిస్థితి, పెట్టుబడులు, ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేసిన రైతులు ప్రకృతి దెబ్బకు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన పాలకులు, రైతుల కన్నీటిని పట్టించుకోకుండా ఇతర అంశాలపై దృష్టి సారిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలపై ఉన్న మమకారం రైతులపై ఎందుకు లేదు?" అని సీపీఎం నాయకులు ప్రశ్నించారు. రైతుల భూములు, పంటలు, అప్పుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇటీవల ఉమ్మడి జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించిన మంత్రికి కరువు పరిస్థితులతో అల్లాడుతున్న రైతుల పంటలను కనీసం పరిశీలించకపోవడం బాధాకరమని విమర్శించారు.

విమానాల్లో పర్యటిస్తే క్షేత్రస్థాయిలో రైతు పడుతున్న కష్టం ఎలా తెలుస్తుంది?" అని ప్రశ్నించారు.

41 మంది రైతుల ఆత్మహత్యలు నిర్ధారణ?ఉమ్మడి జిల్లాలో 63 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు సీపీఎం నాయకులు తెలిపారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి 41 మంది రైతుల ఆత్మహత్యలను నిర్ధారించినప్పటికీ, ఇప్పటివరకు బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని వారు ఆరోపించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి బాధిత కుటుంబానికి రూ.7 లక్షల పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.పరిహారంఅందకపోతేఆత్మహత్య చేసుకున్న రైతుకుటుంబాలతోకలిసి అమరావతిలోపెద్ద ఎత్తు నధర్నానిర్వహిస్తామనిప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎండిపోతున్న పండ్ల తోటలు...ఉమ్మడి జిల్లాను ఉద్యాన హబ్‌గా మారుస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని సీపీఎం నాయకులు విమర్శించారు. బోర్లలో నీరు లేకపోవడంతో సంవత్సరాలుగా పెంచుతున్న పండ్ల తోటలు కళ్లముందే ఎండిపోతున్నాయని తెలిపారు. రైతులు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే ప్రకృతి దెబ్బకు నష్టపోతున్నారని, మరోవైపు అప్పులు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇకనైనా మొద్దునిద్ర వీడి రైతుల సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించడంతో పాటు, బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని సీపీఎం నాయకులు కోరారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, హరి, శ్రీరాములు, రంగయ్య, నరసింహారెడ్డి,రామాంజనేయులు,రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థిని కుటుంబానికి పాఠశాల ఉపాధ్యాయుల ఆర్థిక సాయం

**ధర్మవరం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** పట్టణంలోని శాంతినగర్ మున్సిపల్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని రాగే వర్షిత గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన విషాద ఘటనలో మృతి చెందడంతో పాఠశాల ఉపాధ్యాయులు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. వర్షిత కుటుంబ సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల జానకి, ఉపాధ్యాయులు భారతి, అనిత, అరుణ, ప్రవల్లిక, సాయిగణేష్, ఆదిశేషు కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చిన్నారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు కలిసి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని వర్షిత తల్లిదండ్రులకు అందజేశారు. విషాద సమయంలోకుటుంబానికి అండగానిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు.విద్యార్థిని మృతి పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థుల్లో తీవ్ర విషాదాన్ని నింపిందని పేర్కొన్నారు. వర్షిత ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని వారు కోరారు.



## రాయితీ విత్తనాలను సద్వినియం చేసుకోవాలి

రైతులకు ఉలవ విత్తనాలు అందుబాటులోకి.. హరీష్‌బాబు



**ధర్మవరం, సెప్టెంబర్ 23, మనం న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలతో భూమిలో ఏర్పడిన తేమను సద్వినియోగం చేసుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ఏపీ సీడ్స్ డైరెక్టర్ కాటమయ్య, సహకార సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్‌బాబు సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో భూములను ఖాళీగా ఉంచకుండా అందుబాటులో ఉన్న తేమతో ఉలవలు వంటి పంటలను సాగు చేసుకోవాలని కోరారు. బుధవారం ధర్మవరం మండలం పోతుకుంట రైతు సేవా కేంద్రంలో ఉలవ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని హరీష్‌బాబు, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కాటమయ్య, గొట్లూరు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు ప్రారంభించి రైతులకు విత్తనాలను అందజేశారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఉలవ విత్తనాలను అందుబాటులో ఉంచి రైతులకు పంపిణీ చేయాలనిసిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా హరీష్‌బాబు మాట్లాడుతూ.. గత మూడు, నాలుగు రోజుల్లో ధర్మవరం మండలంలో 44.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. ప్రస్తుతం భూమిలో ఉన్న తేమ ఉలవల సాగుకు అనుకూలంగా ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తనాలు అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పాస్‌బుక్, మొబైల్ ఫోన్‌తో రైతు సేవా కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకుని విత్తనాలు పొందాలని తెలిపారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతి రైతు తాను సాగు చేసిన పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ సూచించారు. పంట నమోదు ద్వారా ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సేవలు, ఇతర ప్రయోజనాలుపొందేందుకుఅవకాశం ఉంటుందని తెలిపారు. ఏపీ సీడ్స్ డైరెక్టర్ కాటమయ్య, సహకార సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో ఏర్పడిన తేమను వృథా చేయకుండా రైతులు భూములను సాగులోకి తీసుకురావాలని కోరారు. తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో ఉలవలు వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ద్వారా రైతులకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎం.ముస్తఫా,గ్రామ వ్యవసాయ సహాయకుడు కిషోర్,పోతుకుంటరాజు,గ్రామపెద్దలు వెంకటలక్ష్మి, లక్ష్మన్న,రవి,రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీవై పార్టీ విద్యార్థి విభాగం సత్యసాయి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

▪ కన్వీనర్‌గా బాలకృష్ణ, కో కన్వీనర్‌గా గంగాధర్ ▪ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి ▪ బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్

**అనంతపురం, సెప్టెంబర్ 23, మనంన్యూస్ :** బీసీవై పార్టీ విద్యార్థి విభాగం సత్యసాయి జిల్లా నూతన కమిటీ ఎంపిక చేశారు. బుధవారం కదిరి పట్టణంలోని బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ నూతనకమిటీఎన్నుకున్నారు.శ్రీసత్యసాయిజిల్లా కన్వీనర్‌గా ఎం.బాలకృష్ణ, కో కన్వీనర్‌గా గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్రకన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీవై పార్టీ విద్యార్థి విభాగం కమిటీలలో భాగంగాబుధవారంసత్యసాయిజిల్లా కమిటీ ఎన్నుకున్నా మన్నారు.రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థులఆత్మహత్యలు, విద్యార్థులపై లైంగిక దాడుల పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలని కోరారు. లేనిపక్షంలో బీసీవైపార్టీ విద్యార్థివిభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, రాష్ట్రంలో పర్మిషన్ లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.కోకన్వీనర్లుగాదాదా పీరా, తాహిర్, ఆసిఫ్,హరికృష్ణ,రాజేంద్ర,రామునాయక్, పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయ పంటల పరిశీలన



**బత్తలపల్లి, సెప్టెంబర్ 23 మనంన్యూస్:** బత్తలపల్లి మండలంలోని గంటాపురంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్న వివిధ పంట పొలాలను ఈరోజు హార్టికల్చర్ అదనపు సంచాలకులు శ్రీనివాసులు పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్న పంటలను, రైతులు అనుసరిస్తున్న సాగు విధానాలను, పంటల ప్రస్తుత స్థితిగతులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం లో భాగంగా రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గిస్తూ, స్థానికంగా లభించే సహజ వనరులను ఉపయోగించుకోవడం ద్వారా పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. అనంతరం రైతులతో మాట్లాడి ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలు, రైతులకులభిస్తున్న ప్రయోజనాలు, పంట దిగుబడులు మరియు మార్కెటింగ్ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను మరింత విస్తృతంగా రైతులు అవలంబించేలా క్షేత్రస్థాయి సిబ్బంది అవసరమైన సాంకేతిక సూచనలు మరియు అవగాహన కల్పించాలనిసూచించారు. సంజీ వపురం, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ప్రస్తుత ఎలినినో ప్రభావదృష్టి ఉద్యాన పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఉద్యాన శాఖ ద్వారా అమలు చేయుచున్న పథకాల వివరాలను చీని సాగు చేసే రైతులతో చర్చించడం జరిగినది. ఎలినినో యొక్క ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి, ఉద్యానవన శాఖ గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వివిధ కరువు నివారణ చర్యలను అమలు చేయడంపై దృష్టి సారిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా బత్తాయి పండించే పెద్ద సంఖ్యలో నీటి కుంటలు తవ్వుకొనే రైతులకి ఉద్యానశాఖ ద్వారా 50% రాయితీ కమ్యూనిటీ ఫారం పాండ్ తవ్వుకొనే రైతులకి ఉద్యానశాఖ ద్వారా 50శాతం రాయితీ తో 18 లక్షల రూపాయలు సబ్సిడీ ఉద్యాన శాఖ కల్పించడం జరుగుతుంది .నీటి కొరత తీవ్రంగా ఉన్న సమయాల్లో నీటిని సంరక్షించడంలోనూ, తోటలకు ప్రాణరక్షక నీటిపారుదల అందించడం లోనూ నీటి కుంటలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి జయకుమార్, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసులు ,ఆంధ్రప్రదేశ్ సముదాయ ఆధారిత ప్రకృతి వ్యవసాయం మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులుప్రకృతివ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ, తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంట ఉత్పత్తిని సాధించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఓబిరెడ్డి, ఎంటి హరికుమార్, నరసింహులు, గంగమ్మ, హరి, అమృతరాణి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అవగాహన, అన్నదానం



**అనంతపురం, సెప్టెంబర్ 23, మనంన్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో కోవూరు నగర్‌లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానంతోపాటు అవగాహన కల్పించారు. బుధవారం శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో ట్రస్ట్ సభ్యులు హరినాథ్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని వారిసతీమణి సౌజన్య,వారికుటుంబసభ్యులసహకారంతో అన్నప్రసాద కార్యక్రమం చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని చదువులో కొనసాగించాలన్నారు.చదువులో విజయంసాధించగలిగితేభవిష్యత్తులో జీవితంలోనూ విజయం సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవిం చాలన్నారు. పెద్దల ఆశీస్సులు ఉంటేజీవితంలో కుటుంబబాధ్యతలు, జీవనవిధానాలుఅలవాడుతా యన్నారు. ప్రతి విద్యార్థి తన అనుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు పట్టు వదలని శ్రమతోకష్టపడాలన్నారు. తోటి వారికి సహాయం చేసే గుణం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా కార్యదర్శి రాంప్రసాద్‌కు సన్మానం




**ధర్మవరం, సెప్టెంబర్ 23 మనంన్యూస్** : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)శ్రీసత్యసాయిజిల్లా కార్యదర్శిగానియమితులైన మాల్యవంతం రాంప్రసాద్‌ను ఏపీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ధర్మవరం ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కేశగాళ్ల వెంకటేష్ రాంప్రసాద్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కేశగాళ్ల వెంకటేష్ మాట్లాడుతూ "రాజ్యాధికారమే బహుజనుల సమస్యలకు మాస్టర్ కీ" అనే అంబేద్కర్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, బహుజనుల అభ్యున్నతి కోసం బీఎస్పీ కృషి చేయాలని ఆకాంక్షించారు. రాంప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బీఎస్పీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్‌కుమార్, ఏపీఎమ్మార్పీఎస్ ముఖ్యసలహాదారు నిడిగల్లుధను,నాయకులు నారాయణస్వామి,హరి,మల్లికార్జున,కళ్యాణ్, ప్రదీప్, అరుణ్‌కుమార్, గణేష్ పాల్గొన్నారు.

# వర్షాన్ని లెక్కచేయని "అసాధ్యుడు "



**బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 23 మనంన్యూస్** : అనంతపురం జిల్లా లోని శింగనమల నియోజకవర్గానికి చిత్రావతి ఒక జీవనాడి. ఎన్నో గ్రామాలకు సాగు, తాగునీరు అందిస్తున్న అంతటి చిత్రావతి నదిని ఇసుక తవ్వకాలతో అగాధంలోకి పడేస్తుంటే చూస్తూ ప్రజలు ఊరుకోరని ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే ఏదైనా చేసుకోండి అని మాజీ మంత్రి, శింగనమల సమన్వయకర్త మాజీ మంత్రి, డాక్టర్ సాకే శైలజానాథ్ అన్నారు. బుధవారం యల్లనూరు మండలం మల్లగుండ్ల గ్రామంలో ఇసుక రీచ్ ఏర్పాటుపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు.గ్రామాల ప్రజలకు మద్దతుగా నిలిచిన మాజీ మంత్రి, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ హాజరై ఇప్పటికే సింగనమల నియోజకవర్గంలో ఇసుక మాఫియా ఎక్కువైందంటూ మండిపడ్డారు. ఇసుక రీచ్‌లో తవ్వకాలు చేయడం వల్ల పలు గ్రామాల్లో సాగు, తాగునీటి సమస్య మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయాలను సేకరించకుండా ఎలా ఇసుక తవ్వకాలు ఏర్పాటు చేస్తారంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఇసుక తవ్వకాలు జరిపితే గ్రామాల ప్రజల కోసం ఎంతవరకైనా వైఎస్ఆర్‌సీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఇసుక తవ్వకాలు వద్దంటూ ప్రజల నుంచి సంతకాల సేకరణ చేసి, సంబంధిత అధికారులకు అందజేశారు. చిత్రావతి నదిలో ఇసుక రీచ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామాల్లో సంతకాల సేకరణకు శైలజానాథ్ మద్దతు ఇవ్వడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలపై ప్రభావం పడుతుందంటూ ప్రజల ఆందోళనకు అధికారులు ఏకీభవించేలా స్పష్టంగా తెలియజేశారు."ఇసుక తవ్వకాలు వద్దు.. మా నీటి వనరులను కాపాడండి" అంటూ చేపట్టిన సంతకాల సేకరణ లో మంచి స్పందన లభిస్తుంది. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని ఇసుక రీచ్ ప్రతిపాదనను ఇప్పటికైనా పునఃపరిశీలిం చాలని గ్రామస్తులతో కలిసి శైలజానాథ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు బోగాతి విజయ ప్రతాపరెడ్డి, ఎంపీపీ గంగాదేవి, యువ నాయకుడు సాకే రుత్విక్, కేతిరెడ్డిసాయి ప్రతాపరెడ్డి ,వైసిపి మండలాధ్యక్షుడు శివశంకర్,సరిబాలప్రతాపరెడ్డి, టి. సూర్యనారాయణ, నిట్టూరు రవి, శ్యాంసుందర్ రెడ్డి, ఉట్టి కాటమయ్య, శివనాగిరెడ్డి, రవికుమార్ రెడ్డి, మారుతి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- ప్రజల కోసం చిత్రావతి బాట నడక
- అన్నదాతల ఆవేదన అధికారులకు అర్థం కావడం లేదా?
- మల్లగుండ్లలో ఇసుక రీచ్ ప్రతిపాదనపై శైలా ఆగ్రహం
- పునఃపరిశీలన చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరిక



## అభివృద్ధికి కృషి చేసిన ఎంపీపీకి ఘన వీడ్కోలు

గాండ్లపెంట సెప్టెంబర్ 23 మనం న్యూస్ : ఎంపీపీగా 16 నెలల కాలంలో మండల అభివృద్ధికి కృషి చేసిన సోమశేఖర్‌రెడ్డిని అధికారులు, నాయకులు ప్రశంసించారు. ఎంపీపీ, ఎంపీటీసీ, మండల కోఆప్షన్ సభ్యుల పదవీకాలం ముగియడంతో మండలపరిషత్ కార్యాలయంలోవీడ్కోలుకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డిని గజమాలతో, ఎంపీటీసీ సభ్యులుభారతి,జయరామకృష్ణారెడ్డి,కోఆప్షన్ సభ్యుడు అమీర్ భాషాను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి సుమారు70బోరుబావులు తవ్వించడంతోపాటుసీసీ రహదారులు, కల్వర్టులు, పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి కృషి చేశారని అధికారులు తెలిపారు.ఎంపీడీవో రామకృష్ణ, విద్యాధికారి కృష్ణనాయక్,పీఆర్ జేఈరెడ్డివరప్రసాద్,టీడీపీమండలకన్వీనర్ వెంకటప్రసాద్, సొసైటీఅధ్యక్షుడు రామానుజన్‌రెడ్డి,అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



## 23వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా పెద్దన్నకు అవకాశం కల్పించాలని వినతి

**పెనుకొండ సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** త్వరలో జరగనున్న పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో 23వ వార్డు (కోనాపురం) నుంచి టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా తనను పరిగణనలోకి తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కన్వీనర్ కోనాపురం ఎం.పెద్దన్న పార్టీ పరిశీలన కమిటీని కోరారు. పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్దన్న తన సహచర మిత్రబృందం, కోనాపురం టీడీపీ సీనియర్ నాయకులు, సుమారు 50 మంది వార్డు ప్రజలతో కలిసి పార్టీ పరిశీలన కమిటీ సభ్యులను కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగులూరు నారాయణస్వామి, మాజీ ఎంపీపీ కేశవయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యులు,కురుబకార్పొరేషన్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు తదితరుల సమక్షంలో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. గతంలో ఇదే 23వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమి పాలైన విషయాన్ని పెద్దన్న గుర్తుచేశారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలు, స్థానిక పరిస్థితులను తెలుసుకునేందుకు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర టీడీపీ కార్యాలయానికి వెళ్లి తన ఓటమికి దారితీసిన పరిస్థితులను పార్టీ పెద్దలకు వివరించినట్లు తెలిపారు. అలాగే టీడీపీ కోసం తాను ఎన్నో సంవత్సరాలుగా క్రమశిక్షణతో, విధేయతతో పనిచేస్తున్నానని పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో నారా లోకేశ్ వెంట నడిచి, విజయనగరంలో జరిగిన ముగింపు సభలో కూడా తన మిత్రబృందం,టీడీపీకార్యకర్తలతోకలిసి పాల్గొన్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి తనవంతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించి కృషి చేశానని పెద్దన్న తెలిపారు. పార్టీ నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొంటూ టీడీపీకి విధేయుడిగా కొనసాగుతు న్నానని చెప్పారు. తాను చేసిన పార్టీ సేవలను, వార్డులో తనకు ఉన్న ప్రజా పరిచయాన్ని పరిగణనలోకి తీసుకుని 23వ వార్డు కౌన్సిలర్‌అభ్యర్థిగాఅవకాశం కల్పించాలని కోరారు.



## వైఎస్ జగన్‌ను కలిసి బాబాసలాం



**అనంతపురం, సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్ కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్‌జగన్ మోహన్ రెడ్డితో పార్టీ సోషల్ మీడియాకి సంబంధించిన వివిధ అంశాలపై బాబా సలాం చర్చించారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిటీని పార్టీ అధినేతకు చూపించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత.. అధికార పార్టీ వైఫల్యాలను సోషల్ మీడియాలో ఎండగట్టాలని సూచించారు.

## 25న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో డీవార్మింగ్

### సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ధర్మవరం సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** ఈ నెల 25న పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో డీవార్మింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఉమామహేశ్వర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు. మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్, వైద్యులు పుష్పలత, శ్వేత, జయంత్, లక్ష్మీదత్త, ఐసీడీఎస్ అధికారి గంగా భవాని, మలేరియా అసిస్టెంట్ రవీంద్ర తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డీవార్మింగ్ కార్యక్రమం రోజున విద్యార్థులందరూ పాఠశాలలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య, విద్య, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలుసమన్వయంతోపనిచేసి కార్యక్రమాన్నివిజయవంతం చేయాలనిసమావేశంలోనిర్ణయించారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు, వైద్యులు, సూపర్‌వైజర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై జగన్‌రెడ్డి ఆరోపణలను ఖండించిన దేవళ్ళ మురళి

**అనంతపురం, సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** మెగా డీఎస్సీపై జగన్ మోహన్‌రెడ్డి ఆరోపణలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దేవళ్ళ మురళి ఖండించారు. బుధవారం నగరంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. 2019-24 వరకు ఒక్క టీచర్ పోస్టైనా భర్తీ చేశావా జగన్మోహన్ రెడ్డి.. మీరు మెగా డీఎస్సీపై మాట్లాడుతారా.. అని సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా దేవళ్ళ మురళి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు వంటి కీలక అంశాల్లో అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారిస్తూ ప్రజలకు చేరువగా పనిచేస్తోందని తెలిపారు. మెగా డీఎస్సీ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రస్తావిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై తమప్రభుత్వ దృష్టిని వివరించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లోనూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. సమావేశంలో వడ్డెర సంఘం సింగనమల నియోజకవర్గం అధ్యక్షుడు పీట్ల రవీంద్ర, గార్లదిన్నె అధ్యక్షుడు వడ్డే రాజు, కార్యదర్శి కిష్ట పాల్గొన్నారు.



## ఎచ్ఐవి ఎయిడ్స్ నివారణ పట్ల అవగాహన

- మధుగిరి సర్కిల్ అమరాపురం బస్ స్టాండ్ కదిరేపల్లిలలో వీధి నాటకం
- ఫోర్డ్ స్వచంద సేవ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బద్రిష్

**మడకశిర, సెప్టెంబర్ 23,మనంన్యూస్:** ఎచ్ఐవి, ఎయిడ్స్ నివారణ పట్ల బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఫోర్డ్ స్వచ్ఛందా సేవ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బద్రిష్ తెలిపారు.(ట్రిపుల్ ఎలిమినేషన్ ఐఇసి ఎచ్ ఐ వి/ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ సత్య సాయి జిల్లా , ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ, ఐసీటీసీ మడకశిర వారి ఆధ్వర్యంలో ఐఇసి కాంపెయిన్ లో భాగంగా మడకశిర పట్టణంలోని మధుగిరి సర్కిల్ , అమరాపురం బస్టాండ్, కదిరేపల్లిలో హెచ్.ఐ.వి/



ఎయిడ్స్‌పైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధిఎలా వస్తుంది,ఎలావ్యాపించుదు, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలిసి జీవించాలి అన్న వాటిపై వీధి నాటకంద్వారాఅవగాహనకల్పించారు. హెచ్.ఐ.వి/ ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఆర్ట్ మందులు, అప్నక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి,క్విఆర్ కోడ్ గురించి తెలుపుతూ వీధి నాటకం ద్వారా మల్లెల సరోజమ్మ, సరోజమ్మ ,భాష, గంగాధర్, బాలు గ్రూప్ సభ్యులతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బదరీష్, ప్రాజెక్టు మేనేజర్ అశ్వత్థ నారాయణ, ఓ ఆర్ డబ్ల్యూ లలిత, పిఇలు గంగలక్ష్మి, మల్లెల సరోజమ్మ గ్రూప్, ఫోర్డ్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం మాసోత్సవలు

**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** స్థానిక మండల కేంద్రము ఎంపీడీవో ఆఫీసుకు సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రము నందు ఐసిడిఎస్ పిడి ప్రమీలాదేవి, సి కె పల్లి సిడిపిఒ కవితాదేవి ఆదేశాలతో సూపర్వైజర్ ప్రశాంతి ఆధ్వర్యంలో పోషణ మాసం మాస ఉత్సవాలు కార్యక్రమము బుధవారము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, పిల్లలు, బాలింతలలో పౌష్టికాహారం తో కూడిన ఆహారం తీసుకోవాలని రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటుఆరోగ్యంగా ఉండటం పోషణ మాసం ముఖ్య ఉద్దేశం , పోషక విలువలతో కూడిన ఆహారం ప్రాధాన్యతను వివరించారు, మాత శిశు ఆరోగ్యము, గర్భిణీలు, బాలింతలు, పసిపిల్లలు మరియు కిషోర బాలికలలో పోషకాహార లోపం రక్తహీనత నివారించడం సరైన ఆహారం అలవాట్లు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వము అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్య శిబిరాలు, పెరటి తోటల పెంపకం, అన్నప్రాసన వేడుకలు, అవగాహన ర్యాలీలు, మాత శిశు సంపూర్ణ ఆరోగ్యం, సంరక్షణ లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. ఐసిడిఎస్ పరిధిలో పోషణఅభిమాన్ పేరిట మాసోత్సవాలు సెప్టెంబరు 9వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు కార్యక్రమాలుకొనసాగుతున్నాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని ఆకర్షనీయంగా కాయగూరలతో



బొమ్మలను వేసి చిన్నారులు ఆనందంగా అర్థం అయ్యేలా అంగన్వాడీ కేంద్రాన్ని ఉంచారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకుని పిల్లల ఆరోగ్యం, పోషణ పై ప్రత్యేక శ్రద్ధచూపాలనితల్లిదండ్రులకు సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, గర్భిణీలు,బాలింతలు, చిన్నారుల తల్లితండ్రులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

- సామాజిక మాధ్యమాల ద్వారా తల్లిదండ్రుల ఆచూకీ గుర్తింపు.. రాయదుర్గం అర్బన్ సీఐ దేవానంద్ చొరవ

**రాయదుర్గం, సెప్టెంబర్ 23 మనంన్యూస్:** రైల్వే స్టేషన్ సమీపంలో తప్పిపోయి ఒంటరిగా తిరుగుతున్న ఆరేళ్ల బాలుడిని రాయదుర్గం పోలీసులు క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. రాయదుర్గం పట్టణంలోని చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన సృజన్ అనే బాలుడు బుధవారం రైల్వే స్టేషన్ సమీపంలో ఒంటరిగా తిరుగుతుండగా రైల్వే సిబ్బంది గుర్తించారు. వెంటనే బాలుడిని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించారు. విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ




దేవానంద్ బాలుడి తల్లిదండ్రుల ఆచూకీ కోసం చర్యలు చేపట్టారు. సామాజిక మాధ్యమాలు, ప్రసార మాధ్యమాల ద్వారా బాలుడి వివరాలను తెలియజేస్తూ సమాచారం విస్తృతంగా చేరవేశారు. దీంతో విషయం తెలుసుకున్న బాలుడి తల్లి, అమ్మమ్మ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసులు వారి వివరాలను విచారించి, బాలుడితో సంబంధాన్ని నిర్ధారించిన అనంతరం సృజన్‌ను తల్లిదండ్రులకు అప్పగించారు. తప్పిపోయిన బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చ డంలో చొరవ చూపిన రాయదుర్గం పోలీసులు, అర్బన్ సీఐ దేవానంద్‌కు బాలుడి తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు

## బ్రహ్మసముద్రంలో శ్రీ జ్ఞానదేవత విగ్రహ ప్రతిష్ఠ



**కణేకల్ సెప్టెంబరు 23 మనంన్యూస్:** మండలం లోని బ్రహ్మసముద్రం గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పెద్దలు, దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో శ్రీ సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్ర మాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్ రామప్ప, ప్రధానోపాధ్యాయురాలు సరళాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో శ్రీ సరస్వతీదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రతి ష్ఠాపన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి భవానీ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులకు జ్ఞానాన్ని ప్రసాదించే సరస్వతీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భవానీ శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. విద్య పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ల్లో చదివిన విద్యా ర్థులకు మంచి భవిష్యత్తు ఉండదని, కేవలం ప్రైవేటు పాఠశా లల్లో చదివిన వారే ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడుతున్నా రనే అభిప్రాయం అపోహ మాత్రమేనని పేర్కొన్నారు. బ్రహ్మసముద్రం ప్రభుత్వ పాఠశాలలో గతంలో విద్యనభ్యసించిన పలువురు పూర్వ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత హోదాల్లో కొనసాగుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అం దించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్నకృషిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో లోకేష్ గౌడ్, కురుబ లాలెప్ప, బుల్లెట్ రామాంజి (సొసైటీచైర్మన్),అరుణ,మల్లయ్యచౌదరి, చాకలి సుంకన్న, శివరాజు, వెంకటేశులు,కేసిఆర్, లాలుస్వామి, కురుబ రామకృష్ణ, భాష,ఉపాధ్యా యులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.






## మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** మండల పరిధిలోని గరుడాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సురేష్ ఆహ్వానం మేరకు మారెమ్మ జాతరకు నియోజకవర్గ శాసనసభ్యులు అమిలిలేని సురేంద్రబాబు టిడిపి నాయకులు విచ్చేసి, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగ పలకరించి వారిచ్చిన విందును స్వీకరించిన గ్రామస్తులు టిడిపి కార్యకర్తలు అలంకరించిన ప్రతి వారితో మాట్లాడారు జాతర సందడి వేల ఎమ్మెల్యే రాకతో మరింత జోష్ నాయకులు కార్యకర్తలు నిండింది.

## మారెమ్మ జాతరలో పాల్గొన్న ధర్మతేజ




**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 24 మనం న్యూస్ :**కుందుర్పి మండలం నిజవల్లి గ్రామ టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సూచనలతో మారెమ్మ జాతరలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన విందును స్వీకరించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ , మండల టీడీపీ నాయకులు.

## ప్రభుత్వం ఏపీ వీఆర్ఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి : సురేష్

**గుంతకల్లు ,సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వి ఆర్ ఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఎమ్మెల్యే పట్టణ కార్యదర్శి బి సురేష్ డిమాండ్ చేశారు బుధవారం ఆయన తాసిల్దార్ కార్యాలయం వద్ద వారి దీక్షా శిబిరాన్నిసందర్శించి వారి దీక్షలకు మద్దతుగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులుగా



వీఆర్ఏలు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలను అందిస్తున్నారు . అయితే రాష్ట్ర ప్రభుత్వం వారికి పే స్కేల్ ను అందించకుండా గౌరవ వేతనం ను 10,500 రూపాయలు ఇచ్చి వారితో వెట్టిచాకిరిని చేయించుకోవడం జరుగుతున్నది . ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు వారికి సరిపోకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను అంగీకరించి వారికి పే స్కేల్ ను అమలుపరిచి రెవెన్యూ శాఖలో వారికి ప్రమోషన్లు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం జరిగినది . చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించకుండా వారి పోరాటాన్ని ఆందోళన తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల కు పే స్కేలును అమలుపరచి నామిని వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలి ఉన్నత చదువులు చదువుకున్న వారికి రెవెన్యూ శాఖలోనే ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము .వారు చేసే ఆందోళన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రామాంజనేయులు భాష నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల దీక్షకు రైతుల సంఘీభావం

**– న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి**

**గోరంట్ల సెప్టెంబర్ 23 మనం న్యూస్:** గోరంట్ల మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏలు చేపట్టిన దీక్షకు కొందరు రైతులు సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన రైతులు వీఆర్ఏలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వీఆర్ఏలు చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. వీఆర్ఏలకు తెలంగాణ తరహాలో వేతన స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు జీఓ నం.480 ప్రకారం వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని, నామినీ వీఆర్ఏల నియామకాలను పూర్తి చేయాలని వారు కోరారు. వీఆర్ఏలు గత కొన్ని రోజులుగా దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.



# గుంతకల్లుకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అందని ద్రాక్షపండేనా?




**గుంతకల్లు, సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** కుప్పలు తేప్పలుగాపెరిగిపోయిన వాహనాలు గుంతకల్లు లోఎటు చూసినా రద్దీగా మారిన ట్రాఫిక్. రెండు లక్షలకు చేరుతున్న జనాభా అతిపెద్ద మున్సిపాలిటీ దీనికి తోడు దక్షిణ మధ్య రైల్వేలో అతిపెద్ద రైల్వేడివిజనల్ కార్యాలయం, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, ఇన్ని పెద్ద పెద్ద కార్యాలయాలు ఉన్న గుంతకల్ కు ఒక్కటి లోపం అదే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లేకపోవడం. విచ్చలవిడిగా ట్రాఫిక్ నియమాలు పాటించకుండా వెళుతున్న వాహనాలు అదుపు లేని ఆటోలు సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ తో తల్లడిల్లి పోతున్న వాహనదారులు. ఏమిటి పరిస్థితి పట్టణంలోని ప్రధాన రహదారులు విపరీతమైన ట్రాఫిక్ జామ్ తో వాహనాలు నిలబడి పోతున్నాయి. పట్టించుకునే నాధుడు కూడా లేడు . ప్రధాన రోడ్లలో కనిపించని పోలీసులు ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ జరిగితే వాహనదారులు గంటలకు నిలబడి పోతున్నారు ఆదుకునే నాధుడే లేడు. ఇక పండగ వేళల్లో పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుంది. ప్రధాన రోడ్లలో ఎన్నో ప్రమాదాలు జరిగిన వైనం గుంతకల్లు కన్నా చిన్న పట్టణమైన ధర్మవరంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉంది ఇంత పెద్ద గుంతకల్లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లేకపోవడం విడ్డూరంగా ఉంది భవిష్యత్తులో ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వస్తుందా లేదా అన్న సందేహం కూడా పట్టణ ప్రజల్లో ఉంది గుంతకల్ పట్టణానికి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అందరినీ ద్రాక్షగా మిగిలిపోతుందేమో.

## రిసర్వే ప్రక్రియతో భూ హక్కులకు మరింత స్పష్టత

**– రైతులు క్షేత్రస్థాయిలో హద్దులను సక్రమంగా చూపించాలి**

**– గోరంట్లలో రిసర్వే పనులను పరిశీలించిన తహసీల్దార్ మధు నాయక్**

**గోరంట్ల, సెప్టెంబర్ 23, మనం న్యూస్:** భూముల హద్దులు, విస్తీర్ణం, హక్కులకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో మరింత స్పష్టంగా నమోదు చేయడంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా చేయడంలో రిసర్వే ప్రక్రియ కీలకంగా ఉంటుంది. ఈ ప్రక్రియలో రైతుల ప్రత్యక్ష భాగస్వామ్యం ఎంతో అవసరం. రైతులు తమ భూముల హద్దులను సక్రమంగా చూపించి సర్వే సిబ్బందికి సహకరిస్తే రిసర్వే పనులు మరింత పారదర్శకంగా పూర్తయ్యే అవకాశం ఉంటుంది.గోరంట్ల మండలంలోని గోరంట్ల గ్రామంలో కొనసాగుతున్న రిసర్వే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ మధు నాయక్ బుధవారం పరిశీలించారు. గ్రామంలోని 591 నుంచి 600 వరకు ఉన్న సర్వే నంబర్లలో జరుగుతున్న రిసర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు రిసర్వే ప్రక్రియలో పాల్గొన్నారు.రిసర్వే సందర్భంగా రైతులకు తహసీల్దార్ తగిన సూచనలు, సలహాలు అందించారు. తమ పొలాల హద్దులను క్షేత్రస్థాయిలో స్వయంగా సక్రమంగా చూపించాలని రైతులకు సూచించారు. సర్వే సిబ్బందికి అవసరమైన సహకారం అందిస్తూ రిసర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని కోరారు. భూముల వివరాల నమోదు, హద్దుల నిర్ధారణలో ఎలాంటి సందేహాలు ఉన్నా సర్వే సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. రిసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని తహసీల్దార్ కోరారు.



## ఉపాధ్యాయుల జోలికొస్తే సహించేది లేదు

**– వైసీపీకి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ హెచ్చరిక**



**పుట్టపర్తి సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** విజయవాడ శాప్ కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులపై దాడి ఘటనను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పులివెందుల అబ్జర్వర్ సామకోటి ఆదినారాయణ తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా తమ సమస్యలను తెలియజేసేందుకు వచ్చిన ఉపాధ్యాయులపై భౌతిక దాడులకు పాల్పడటం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు.
ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడటం ద్వారా వైసీపీ మరోసారి దాడుల సంస్కృతిని ప్రదర్శించిందని ఆదినారాయణ విమర్శించారు. ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేసిన వారు, ప్రస్తుతం డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన యువతపై ఆరోపణలు చేయడం, దాడులకు పాల్పడటం సరికాదన్నారు.ఉదయం లేచినప్పటి నుంచి యువ నాయకుడు, యువగళం రథసారథి నారా లోకేష్‌పై, మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆరోపించారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డీఎస్సీ నియామకాలను వేగంగా, పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు.నియామకాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో ఫిర్యాదు చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. రోడ్లపైకి వచ్చి ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు.రాష్ట్రంలో అశాంతి, హింస, రౌడీయిజాన్ని ప్రభుత్వం ఎంతమాత్రం సహించదని సామకోటి ఆదినారాయణ అన్నారు. ఉపాధ్యాయులపై దాడుల సంస్కృతిని ఇకనైనా మానుకోవాలని, లేనిపక్షంలో చట్టపరంగా తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధ్యాయుల గౌరవానికి భంగం కలిగించే చర్యలను తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు సహించబోరని ఆయన పేర్కొన్నారు.

## పుడా పార్కులను సుందరంగా తీర్చిదిద్దాలి

**–పుట్టపర్తి పట్టణ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలి**

**– మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** పుట్టపర్తి పట్టణాన్ని మరింత సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేలా అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పుడా పార్కులను ఆయన పరిశీలించారు. పార్కులను ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా అభివృద్ధి చేయాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు మొక్కలు, పూల మొక్కలు, నడక మార్గాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు.అనంతరం ఆర్డీఓ సువర్ణతో కలిసి పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంతో పాటు మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాల



నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందేలా కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను గుర్తించి, మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పల్లె రఘునాథ్‌రెడ్డి కోరారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ, బోయ రామాంజనేయులు, ఓబులేసు, రామారావు, లక్ష్మీపతి, గంగాధర్‌నాయుడు, శ్రీరామ్‌రెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణప్రసాద్, సురేష్ చౌదరి తదితరులతో పాటు జనసేన సివిల్ సప్లై కమిషన్ సభ్యు లు అబ్దుల్లా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అదిగో స్థానిక సంస్థల ఎన్నికలు అంటున్న వేళ...

## సర్వే సంస్థల గోల!




- ఫోన్ సర్వేలకు స్పందన అంతంత మాత్రమే
- క్షేత్రస్థాయిలో ఆశావాహులు అడ్డంకులు అధికమించేందుకు ప్రయత్నాలు

**కళ్యాణదుర్గం మనం న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలు అక్టోబర్ లోని జరుగుతాయని స్పష్టమైన సంకేతాలు అందుతున్న నేపథ్యంలో ఆశావాహులు ఇప్పటికే అడ్డంకులను అధికమిస్తూ గెలుపు వ్యూహాలకు పదును పెడుతున్నారు. అక్టోబర్ లో ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఇప్పటికే పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, ఓటర్ల జాబితా బహిర్గతం వంటి ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు ప్రభుత్వ పెద్దలు కూడా ఎన్నికల అక్టోబర్లోనే ఉంటాయన్న విషయాన్ని బహిరంగ వేదికల్లో స్పష్టం చేస్తున్న నేపథ్యంలో గ్రామస్థాయిలో అప్పుడే చాప కింద నీరులా ఎన్నికల పోరు మొదలవుతుంది. ఇదే తరుణంలో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన పార్టీ శ్రేణులకు సభ్యత్వం ఆధారంగా తీసుకున్న ఫోన్ నెంబర్లకు సర్వేల పేరుతో ఫోన్లు వస్తున్నాయి. నియోజకవర్గ స్థాయిలో పార్టీ పరిస్థితి ఏమిటి, ప్రజా ప్రతినిధి కి చెందిన పార్టీ అయితే ఆయన పనితీరు ఏమిటి, ప్రతిపక్ష పార్టీ అయితే నేతల పరిస్థితి ఏమిటి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మీరు ఇచ్చే సూచనలు సలహాలు ఏమిటి అన్న సమాచారంతో ఫోన్లు వస్తున్నాయి. దీంతో ఆయా పార్టీ శ్రేణులు ఏది నిజమైన సర్వేను... లేక నేతలు చేపిస్తున్న సర్వేలో అంతుచిక్కక అయోమయంతో వినడమే తప్ప స్పందించడం లేదు.

**మౌనమే... సమానదానంగా సాగుతున్న స్పందన**

ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు తమదైన శైలిలో ఇప్పటికే పావులు కదుపుతుండగా ప్రజల్లో మాత్రం మౌనమే సమాధానంగా స్పందన కనిపిస్తోంది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కాకనే కొంతమంది నేతలు ఏ వర్గానికి రిజర్వేషన్ వచ్చిన గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతూ ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నాలు ప్రారంభించగా ఇరు పార్టీ నేతలకు ఆశించిన స్పందన కనిపించకపోవడంతో లో లోపల మదన పడుతున్నారు.

**సర్వేలకు సైతం అంతుచిక్కని ప్రజా నాడి...**

పార్టీ బలబలాలు, గెలుపు గుర్రాలే లక్ష్యంగా ఆయా పార్టీలు సర్వేలను ముమ్మరం చేశాయి. ఒక్కో పార్టీ నాలుగైదు సర్వేలు చేస్తున్నడం, ఫోన్ ద్వారా కొన్ని, క్షేత్రస్థాయిలో కొన్ని సర్వేలు జరుగుతుండడంతో ప్రజానాడి వర్క్ సైతం అంతుచిక్కడం లేదు. ఫోన్ ద్వారా అయితే ఇలాంటి స్పందన లేకుండా కట్ చేయడం.... ప్రత్యక్షంగా అయితే ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులను బట్టి నిర్ణయం తీసుకుంటామని సమాధానాలు దాటవేస్తున్నారు. దీంతో సర్వే సంస్థలు కూడా తలలు బాధపడుతున్నాయి.



## వర్షాభావ పరిస్థితులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**- ఎల్ నీనో ప్రభావంపై అధికారులతో సమన్వయంతో పనిచేయాలి**



**కదిరి, సెప్టెంబర్23 మనంన్యూస్ :** ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, తాగునీరు, సాగునీటి లభ్యత తదితర అంశాలపై కదిరి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, పంటల సాగు పరిస్థితి, రైతుల అవసరాలు, అందుబాటులో ఉన్న నీటి వనరులు, తాగునీటి లభ్యతపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అలాగే తాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని, అవసరమైన చోట్ల తాగునీటి సరఫరాను నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాగునీటి విషయంలో రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారిది, ఫీల్డ్ ఏపిఎంలు టీడీపీ నేతలు ప్రజలు పాల్గొన్నారు.

## కొమ్ము విజయ్ భాస్కర్ కుమార్తె రిసెప్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కదిరి, సెప్టెంబర్23మనంన్యూస్:**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్ము విజయ భాస్కర్ కుమార్తె వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో బుధవారం పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ నూతన దంపతుల జీవితం సుఖసంతోషాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## నిమజ్జన వేడుకలకు పటిష్ట భద్రతా చర్యలు

**-సీఐ బోయ శేఖర్‌కు ఆర్యవైశ్యుల ఘన సన్మానం**



**గోరంట్ల, సెప్టెంబర్ 23, మనం న్యూస్:** వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతను పర్యవేక్షించిన గోరంట్ల సీఐ బోయ శేఖర్‌ను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

గోరంట్ల మండల పరిధిలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు తీసుకున్న చర్యలను ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న వినాయకుని నిమజ్జనం సందర్భంగా సీఐ బోయ శేఖర్‌కు పూలమాలలు, శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేశారు. పండుగ వేడుకలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు తీసుకున్న జాగ్రత్తలు అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బలరాం గుప్తా, నంద గోపాల్, సుకుమార్, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేట్ కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు.**

కుందుర్పి, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):. పాఠశాల విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేట్ కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో నరసయ్య బుధవారం ఈ మేరకు పత్రికా ప్రకటనలో తెలిపారు.

రేపటి నుండి అనగా సెప్టెంబర్ 24, 2026 నుండి అక్టోబర్ 09, 2026 వరకు మూడు విడతలలో ఈ ఆధారు క్యాంపులు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ వివరాలను విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు తెలిసే విధంగా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురించాలని పాత్రికేయులును కోరారు.

## పరిశ్రమల స్థాపనకు వేగం పెంచాలి

**-నిర్ణీత కాలవ్యవధిలో అనుమతులు మంజూరు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల స్థాపన ప్రక్రియను వేగవంతం చేసి, పెట్టుబడిదారులకు నిర్ణీత కాలవ్యవధిలో అన్ని రకాల అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని చిన్న సమావేశ మందిరంలో బుధవారం జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై సమావేశంలో సమీక్షించారు. జిల్లాలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సర్వేలు పూర్తి చేసుకున్న పరిశ్రమలతో పాటు, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ద్వారా కుదిరిన ఒప్పందాల పురోగతిని కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో పారిశ్రామిక ప్రగతిపై తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకున్న సంస్థలు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులను త్వరితగతిన ప్రారంభించి ఉత్పత్తి దశకు చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే నిరుద్యోగులు, పారిశ్రామికవేత్తలు చేసుకునే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితిలోనే సంబంధిత శాఖల అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం కింద అర్హత సాధించిన ఎనిమిది పరిశ్రమలకు పెట్టుబడి రాయితీ ప్రోత్సాహకాలు మంజూరు చేసేందుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో 'ఒక కుటుంబం--ఒక పారిశ్రామికవేత్త' నినాదంతో రూపొందించిన అభివృద్ధి కార్యక్రమం కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 30న పుట్టపర్తిలోని సాయి తేజ సమావేశ మందిరంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేసి, జిల్లాలోని యువతకు పారిశ్రామిక అవకాశాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ ప్రధాన అధికారి జె. నాగరాజ్, పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ ప్రాంతీయ అధికారి పి. నాగభూషణ్, ప్రధాన బ్యాంకు అధికారి, జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, పురపాలక శాఖ నోడల్ అధికారి, కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ ఇంజినీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీమా పథకాలతో ఖాతాదారులకు ఆర్థిక భద్రత

**- కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అన్సారి**

**కదిరి, సెప్టెంబర్ 23మనంన్యూస్ :**-తక్కువ ప్రీమియంతో ఆర్థిక భద్రత కల్పించే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ కదిరి ఫీల్డ్ ఆఫీసర్ అన్సారి బుధవారం సూచించారు. కదిరి మారుతినగర్‌లోని ఎస్టీ హాస్టల్‌లో మహిళా సంఘ సభ్యులకు బీమా పథకాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనకు ఏడాదికి రూ.20 ప్రీమియంతో ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనకు ఏడాదికి రూ.436 ప్రీమియంతో జీవిత బీమా రక్షణ లభిస్తుందని వివరించారు. కెనరా బ్యాంక్ ఖాతాదారులు ఈ పథకాల్లో చేరి బీమా రక్షణ పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి, కెనరా బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ మహేంద్ర నాయుడు, ఆర్‌పీలు పార్వతి, నిరోష, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# జల్ జీవన్ జలానికి... జాప్యం ఎందుకు?



**-రూ.3.15 కోట్లు మంజూరు... టెండర్లు పూర్తి... ఆరు నెలలైనా పనులు ప్రారంభం కాలేదు!**

**-మూడు ఓవర్‌హెడ్ ట్యాంకులు... 3.5 కిలోమీటర్ల పైపులైన్... ఇంటింటికీ కుళాయిలు లక్ష్యం**

**-స్థల కేటాయింపులో జాప్యమే కారణమా? అధికారుల సమన్వయ లోపమా?**

**గోరంట్ల, సెప్టెంబర్ 23 మనం న్యూస్:** డబ్బులు వచ్చాయి... టెండర్లు పూర్తయ్యాయి... ప్రణాళిక సిద్ధమైంది... కానీ ప్రజల ఇళ్లకు జలం మాత్రం చేరలేదు! గోరంట్ల పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశంతో జల్ జీవన్ మిషన్ కింద సుమారు రూ.3.15 కోట్ల నిధులు మంజూరై ఆరు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కోట్లాది రూపాయల నిధులు సిద్ధంగా ఉండి కూడా పనులు ఎందుకు ముందుకు సాగడం లేదన్న ప్రశ్న పట్టణ ప్రజల్లో వ్యక్తమవుతోంది. పార్నపల్లి నుంచి సత్యసాయి వాటర్ ప్రాజెక్టు ద్వారా గోరంట్లకు నీటిని తీసుకువచ్చి, పట్టణ ప్రజలకు ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించేందుకు ఈ పనులను చేపట్టాల్సి ఉంది. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నీటి నిల్వ కోసం ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు చేసినప్పటికీ, తదుపరి దశ పనులు మాత్రం ముందుకు సాగడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జల్ జీవన్ మిషన్ కింద రూ.3.15 కోట్లతో టెండర్ ప్రక్రియ పూర్తయినట్లు సమాచారం. ఈ పనులను కాంట్రాక్టర్ సత్యనారాయణ దక్కించుకున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. టెండర్ పూర్తయి నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పనుల్లో భాగంగా గోరంట్ల పట్టణంలోని ఎస్సీ వసతి గృహం ఆవరణ నుంచి మొదటి వార్డులోని ఎంఆర్సీ కార్యాలయ ఆవరణ వరకు సుమారు మూడున్నర కిలోమీటర్ల మేర ఎనిమిది అంగుళాల పైపులైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది.



అదేవిధంగా చౌడేశ్వరి కాలనీ, టీటీడీ కల్యాణ మండపం ప్రాంతం, వినాయకనగర్ ప్రాంతాల్లో మూడు ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి, ఆయా ప్రాంతాల్లోని ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ట్యాంకుల నిర్మాణానికి అవసరమైన స్థలాలను కేటాయించడంలో జాప్యం జరుగుతోందని, ఈ కారణంగానే పనులు ప్రారంభించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాంట్రాక్టర్ వర్గాలు పేర్కొంటున్నట్లు సమాచారం. స్థల కేటాయింపు విషయంలో రెవెన్యూ శాఖ నుంచి స్పష్టత రావాల్సి ఉందని తెలుస్తోంది. అయితే అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే పనులు ఆలస్యమవుతున్నాయా అన్న ప్రశ్న కూడా ప్రజల్లో వినిపిస్తోంది. ఒకవైపు పట్టణంలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే... మరోవైపు ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వచ్చిన రూ.3.15 కోట్ల పథకం ఆరు నెలలుగా కదలకపోవడం గమనార్హం. నిధులు ఉన్నప్పుడు పనులు ప్రారంభించి పూర్తి చేస్తేనే ప్రభుత్వ పథకం అసలు లక్ష్యం నెరవేరుతుందని పట్టణ ప్రజలు అంటున్నారు. మంత్రి సవితమ్మ చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి స్థల సమస్యను పరిష్కరించి పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పనులు పూర్తయితే పార్నపల్లి జలాలు గోరంట్లకు చేరి, ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందే అవకాశం ఉంటుంది. నిధులు సిద్ధం... టెండర్లు సిద్ధం... ప్రణాళిక సిద్ధం... ఇక పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయన్నదే గోరంట్ల ప్రజల ముందున్న ప్రశ్న. ప్రభుత్వ పథకం ఉద్దేశం ప్రజలకు ఇబ్బంది లేకుండా సేవలు అందించడమే... ఆ లక్ష్యం క్షేత్రస్థాయిలో నెరవేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమి బదిలీపై ఆర్టీవో విచారణ జరపాలి

**ఆర్డీవో ను కలిసిన ఏపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు**



**కదిరి, సెప్టెంబర్23మనంన్యూస్:** -సత్యసాయి జిల్లా, తనకల్లు మండలం కోటపల్లి పంచాయతీ పరిధిలో సుమారు ఏడు సంవత్సరాల క్రితం ఒక సంస్థకు ప్రభుత్వ భూమిని బదిలీ చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఆ భూమిలో ఎటువంటి కార్యకలాపాలు ప్రారంభం కాలేదనే అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ ఏపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు కదిరి ఆర్డీవో కళావతిని కలిసి వినతి పత్రం బుధవారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ, కోటపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమిని సంబంధిత సంస్థకు ఏ ప్రాతిపదికన, ఏ ఉత్తర్వుల ద్వారా, ఏ ప్రయోజనం కోసం బదిలీ చేశారనే విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. భూమి బదిలీకి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, కేటాయింపు నిబంధనలు, సంస్థ సమర్పించిన ప్రతిపాదనలు, భూమి వినియోగానికి విధించిన షరతులు తదితర అంశాలను అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించాలని కోరారు. భూమి బదిలీ జరిగి సుమారు ఏడు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకపోతే, ఆ భూమిని కేటాయించిన ఉద్దేశ్యం నెరవేరిందా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆంజనేయులు పేర్కొన్నారు. సంబంధిత సంస్థ భూమిని కేటాయించిన సమయంలో ప్రభుత్వం విధించిన షరతులను పాటించిందా? నిర్ణీత గడువులో కార్యకలాపాలను ప్రారంభించిందా? భూమి ప్రస్తుతం ఏ విధంగా వినియోగంలో ఉంది? తదితర అంశాలపై సమగ్ర నివేదిక తీసుకోవాలని కోరారు. అలాగే అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, భూమి ప్రస్తుత స్థితిని నమోదు చేసి, సంస్థకు భూమి కేటాయింపుకు సంబంధించిన పూర్తి ఫైల్‌ను పరిశీలించాలని ఆర్డీవోని కోరినట్లు తెలిపారు. ఈ అంశానికి సంబంధించి తాను ఆర్టిఐ ద్వారా సమాచారాన్ని కోరినట్లు, అందిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరం మరింత స్పష్టత కోసం అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు ఆంజనేయులు తెలిపారు. ఆర్ టిఐ ద్వారా లభించిన సమాచారం మరియు ప్రభుత్వ రికార్డుల ఆధారంగా మాత్రమే తదుపరి చర్యలు ఉండాలని, ఎవరిపైనా వ్యక్తిగత ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమి ప్రజా ఆస్తి కాబట్టి, దానిని ఏ సంస్థకు కేటాయించినా నిర్దేశించిన ప్రయోజనం కోసం వినియోగిస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. కేటాయింపు నిబంధనలు అమలు కాకపోతే, చట్టపరంగా మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో కళావతికి సమర్పించిన వినతి పత్రంలో భూమి కేటాయింపు ఉత్తర్వులు, సంబంధిత ప్రభుత్వ అనుమతులు, సంస్థ కార్యకలాపాల ప్రస్తుత స్థితి, భూమి వినియోగం, కేటాయింపు షరతుల అమలు, క్షేత్రస్థాయి పరిస్థితులు తదితర అంశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "ప్రభుత్వ భూమి విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి. భూమి ఏ ఉద్దేశంతో కేటాయించబడిందో అదే ఉద్దేశంతో వినియోగిస్తున్నారా లేదా అన్నది అధికారిక రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా స్పష్టంగా తెలియాలి. ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ఈ అంశంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నాను" అని ఆంజనేయులు తెలిపారు.

# ఘనంగా ముగిసిన మారెమ్మ జాతర వేడుకలు

**-మారెమ్మ జాతరకు హాజరైన దేవినేని, ధర్మతేజ్.**

**కుందుర్పి సెప్టెంబర్ 23 మనం న్యూస్:** మండలంలోని నిజవళ్ళి,మలయనూరు,వడ్డిపాళ్యం,మాయదార్లపల్లి అల్లాపురం గ్రామాలలో రెండు రోజులగా మారెమ్మ దేవిని జాతరను ఘనంగా నిర్వహించారు టిడిపి నాయకులు ఆహ్వానం మేరకు . మండలంలోని పలు గ్రామంలో నిర్వహించిన మారెమ్మ జాతర కార్యక్రమానికి దేవినేని ధర్మతేజ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వారి ఆదేశాల మేరకు గ్రామానికి చేరుకున్న దేవినేని ,ధర్మతేజ్ మారెమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. డి,ధర్మతేజను టిడిపి నాయకులు పూలమాలలు వేసి దుశాలువ కప్పి ఘనంగా సత్కరించారు.



# రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.

**కుందుర్పి సెప్టెంబర్ 22 మనం న్యూస్ :** మండలంలోని ఆపిలేపల్లి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గోవర్ధన్ వారికి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఆర్, సుబ్బారామప్ప వారికి ఎపిటిఎఫ్ 1938 కుందుర్పి మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులుగా యం,ఇ,ఓ, తిప్పేస్వామి వ్యవహరించారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ. ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనది, వీరు విద్యార్థుల కొరకు నిరంతరం విద్యను బోధించి వారి ఉన్నతి పాటుపడినారు అన్నారు. సీనియర్ ఎపిటిఎఫ్ నాయకులు, బి, వెంకటేశులు మాట్లాడుతూ అవార్డు గ్రహితలకు అభినందనలు తెలుపుతూ నేటి నుండి వీరికి మరింత భాద్యతలు పెరుగుతాయని అన్నారు. ఆపిలేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యయులు బి సి తిమ్మప్ప ఆధ్వర్యంలో దుస్సలువతో కప్పి ఆత్మీయ జ్ఞాపికతో సన్మానం చేయసారు. సన్మాన గ్రహీత సుబ్బారామప్ప ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన నాటినుండి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. నేడు నా శిష్యులు సైతం ఉపాధ్యాయులుగా సాఫ్ట్ వెర్ ఉద్యోగులుగా పదవిలో ఉన్నందుకు చాలా గర్వాంగా ఉందన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గోవర్ధన్ మాట్లాడుతూ. నేను కుందుర్పి మండలం వడ్డెపాళ్యంలో నాలుగు సంవత్సరాల పని చేసిననని, కుందుర్పి మండలంలో పనిచేయడం నా అదృష్టం అన్నారు. నా సేవలు గుర్తించి నాకు సన్మానం చేసిన ఎపిటిఎఫ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపినారు . ఈ సన్మాన కార్యక్రమంనకు విజయవంతం చేసినందుకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎపిటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంటర్నేషనల్ ఆయుర్వేదిక్ దినోత్సవం.

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 23.** ఎన్ ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం 11 వ ఇంటర్నేషనల్ ఆయుర్వేదిక్ దినోత్సవ సందర్భంగా డా .అంజలి దేవి ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ బి.రమణ రాజు హాజరై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. జీవన శైలికి సంబంధించిన అనేక విషయాలను తెలియజేశారు. ఇదే సందర్భంలో యోగా ఇన్స్ట్రక్టర్ పి శ్రీనివాస్‌మూర్తి యోగ ప్రయోజనాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి .వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ బి.నరసింహులు, సీనియర్ అసిస్టెంట్,అధ్యాపకలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# రైలు కింద పడి గుర్తు తెలియని మహిళ మృతి

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 23.** హిందూపురం రైల్వే పోలీసుల వివరాల మేరకు బుధవారం మధ్యాహ్నం 12.20 గంటల ప్రాంతంలో హిందూపురం మలుగూరు రైల్వే స్టేషన్ల మధ్య గుడ్డం రఘునాథ స్వామి గుడి సమీపంలో ఒక గుర్తు తెలియని మహిళ (35) మృతి చెందారు. బ్లూ కలర్ కుర్తా టైప్ టాప్ మరియు బ్లాక్ కలర్ లెగ్గిన్ వేసుకుని,డ్రెస్ పైన బ్లాక్ కలర్ కోటు లాంటి డ్రెస్ ధరించి ఉందన్నారు. అరికాళ్ళకు మరియు పరిచేతులకు మెహందీ పెట్టుకుని ఉందన్నారు . ఎవరైనా ఈ మహిళను గుర్తుపట్టిన యెడల హిందూపురం రైల్వే పోలీస్ వారికి సమాచారం సెల్ 9247575615కు సమాచారం అందించాలని పట్టణ ప్రజలకు రైల్వే పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

**– బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్. పార్థసారథి**



**కదిరి, సెప్టెంబర్ 23మనంన్యూస్:**–రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని కదిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎం.ఎస్. పార్థసారథి బుధవారం పిలుపునిచ్చారు.కదిరి పట్టణంలో రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ కదిరి పట్టణ అధ్యక్షుడు శ్రీ పీట్ల రామకృష్ణ గారి ఆధ్వర్యంలో బుధవారం విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కదిరి పట్టణంలోని 44 వార్డులకు సంబంధించిన వార్డు ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, బిఎల్ఏ -2లు, పట్టణ శాఖ కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.ఎస్. పార్థసారథి పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు.మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి వార్డులో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి తలుపుల గంగాధర్, హాస్పిటల్ బోర్డు డైరెక్టర్ సామల కేశవరెడ్డి, మార్కెట్ యార్డ్ బోర్డు డైరెక్టర్ షేక్ సమీవుల్లా, బీజేపీ జిల్లా కార్యదర్శి కొత్త రమేష్ బాబు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి అమ్మ, బీజేపీ నాయకులు అశోక్, జట్టి ఆంజనేయులు, హరినాథ్ నాయుడు, ఆవుల శంకర, మార్కండేయ, లక్ష్మీనారాయణ, వెంకటాచలపతి, సూరి, జయరాజ్, రమణ, రామాంజులు, శ్రావణ్, భరత్, పవన్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు

**– ఖాదర్ పేటలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు భూమి పూజ**



**పామిడి సెప్టెంబర్ 23 మనం న్యూస్** స్థానిక మండల పరిధిలోనీ కొండాపురం గ్రామం నందు ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద ఎస్సీ ఎస్టీ , గృహలకు ఉచిత సోలార్ విద్యుత్ ప్రారంభోత్సవానికి అలాగే ఖాదర్ పేట గ్రామం లో ఏర్పాటుచేసిన 33/11 కేవీ 2.50 కోట్ల రూపాయలతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ భూమి పూజకు ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం హాజరయ్యారు ముందుగా ఆయనకు కొండాపురం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు కొండాపురం గ్రామంలో వెలిసిన అమ్మవారిని దర్శించుకొని అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్నీ ప్రారంభించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం పథకం నిబంధనల ద్వారా మరిన్ని ప్రత్యేక రాయితీలతో అదనపు ఆదాయం మీరు ఉత్పత్తి చేసిన విద్యుత్ మీ వినియోగం కంటే ఎక్కువగా ఉంటే మిగిలిన విద్యుత్ను గ్రిడ్కు విక్రయించి ఆదాయం కూడా పొందవచ్చు అని తెలియజేశారు అలాగే స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం లేదా సంబంధిత విద్యుత్ సిబ్బందిని అధికారులను సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పామిడి పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది.

# ఎర్రగుంటలో ఓ ఇంటిలో బంగారు ఆభరణాలు చోరీ

**– ఈఘటనలో సుమారు రూ.7,50,000లుదాకా వాటిల్లిన నష్టం.**
**–కష్టపడి కూలీచేసిన సొమ్ముతో కొనుగోలు చేసిన సొమ్ములు చోరీ బాధాకరం.**
**–పోలీస్ స్టేషన్ కార్యాలయం అధికారికి బాధితురాలు ఫిర్యాదు**

**కుందుర్పి సెప్టెంబర్ 23 మనం న్యూస్:** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో మా కొడికి రోడ్డులో చివరిలో ఉన్న ఓ ఇంటిలో బీరువాలో దాచిన బంగారు సొమ్ములను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన బుధవారం వెలిగి చూసింది. బాధితురాలు ఎర్రగుంట వాసి కాపు, రంగయ్య భార్య తిప్పమ్మ తన ఇంటిలో బంగారు ఆభరణాలును గుర్తు తెలియని వ్యక్తులచే చోరీ జరిగిందని స్థానిక మండల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై అధికారి వారికి ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. బాధితరాలు, పోలీసులు ఈ ఘటనపై తెలిపిన వివరాలు ఇలా. ఎర్రగుంట గ్రామంలో కె, తిప్పమ్మ భర్త రంగయ్యలు ఇరువురు భార్యాభర్తలు కూలి చేసి జీవనం చేస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కలరు. ప్రస్తుతం ఇంటిలో వీరిద్దరే నివసిస్తున్నారు. గత నెల 16న తన ఇంటి బీరువాలో రూ. 15,000లును నగదును కూలి డబ్బులను, ను నాలుగు గ్రాముల ఒక జత కమ్మలు, ఐదు గ్రాములు రివర్స్ చైనాలు, మూడున్నర తౌలాలు అవలక్కి రెండు పోగుల చైనాను వీటిని తన భర్త రంగయ్య గుర్తించారన్నారు. అయితే ఈ నెల 21న ఉదయం 9 గంటల సమయంలో నా భర్త బీరువా తెరిచి చూడగా అందులో డబ్బు అక్కడే ఉందని, కానీ బంగారు సొమ్ములు మూడును చిన్న బాక్స్ లో వున్నవి కనిపించకుండా అపహరణకు గురి అయ్యాయని చెప్పారు. దీంతో తన భర్త ఆభరణాలు తిలకించగా కాన రాకపోగా అవాక్కయ్యారు. తద్వారా ఈ చోరీ ఘటన ఎప్పుడు జరిగిందో ఏ సమయంలో జరిగిందో వాస్తవంగా తమకు తెలియదని వివరించారు. చోరీ అయిన ఆభరణాల కోసం తమ ఇంటిలో ఆరా తీసిన వీటి జాడ కానరాలేదని తెలిపారు. దీంతో మొత్తం నాలుగున్నర పొలాల బంగారు వస్తువులు విలువ సుమారు రూ.7,50,000లు నష్టం వాటిల్లిందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఫలితంగా బీరువాలో డబ్బు ఉండి కేవలం సొమ్ములు మాత్రమే ఛోరి కావడం ఆశ్చర్యం కలిగిస్తుంద న్నారు. అయితే ఈ సొమ్ము ఏ రోజు ఏ సమయంలో అపహరణ అయిన్నది తెలియని పరిస్థితి నెలకొంది. పోలీస్ అధికారి వారి దర్యాప్తులో భవిష్యత్తులో ఎక్కడైనా తమ ఇంటిలో చోరీ అయిన బంగారు సొమ్ములు పత్తా పడితే తనకు రికవరీ చేయాలని బాధితురాలు వేడుకొంది. ఏదిఏమైనా మండలంలో ఇప్పటికే వర్షాలు పడక కరువు ఛాయలు అలముకొన్న తరుణంలో ఇలాంటి ఇబ్బందులు పడుతున్న సమయంలో తన ఇంటిలో బంగారు వస్తువులు కావడం బాధాకరమని మనం సినీయర్ జర్నలిస్టుతో ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ అధికారి వారు సంఘటన స్థలాన్ని గురువారం పరిశీలించి ఈ ఘటనపై దర్యాప్తు చర్యలు చేపడుతామని తెలిపారు.



# గవర్నర్‌ను కలిసిన జగన్‌తో ఉషాశ్రీ చరణ్

**–డీఎస్సీ--2025 అక్రమాలపై సీబీఐ విచారణకు విజ్ఞప్తి**

**పుట్టపర్తి(అమరావతి), సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. లోక్‌భవన్‌లో జరిగిన ఈ భేటీలో శాప్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులపై జరిగిన దాడి ఘటనపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగినట్లు వైఎస్సార్‌సీపీ ఆరోపిస్తున్న అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని జగన్ గవర్నర్‌ను కోరారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నేతలతో పాటు శ్రీ సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ప్రతినిధి బృందంతో కలిసి గవర్నర్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



**ఓబుల దేవర చెరువు సెప్టెంబర్ 23 మనం న్యూస్:** ఓబుల దేవర చెరువు మండలం మిట్టపల్లిలో అప్పుల బాధ తాళ లేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. మిట్టపల్లి గ్రామానికి చెందిన రైతు వల్లం నాగభూషణ (49) వ్యవ సాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.అప్పులు చేసి పంటలు సాగు చేశాడు. పంట చేతికి రాక తీవ్రంగా నష్టం రావడంతో మనస్తాపం చెందాడు. ఈక్రమంలో మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే 108లో కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య నీలమ్మ , కుమారుడు కుమార్తె ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు ఓడి చెరువు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మండల రైతులతో వైకాపా జిల్లా, నియోజక వర్గం నాయకులు



**పామిడి సెప్టెంబర్ 23 మనం న్యూస్** స్థానిక మండల పరిధిలోని గజరాంపల్లి రైతులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు నాగిరెడ్డి మరియు అనంతపురం జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు గుంతకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి కుమార్తె నైరుతి రెడ్డి పామిడి మండలం గజరాంపల్లి పంట పొలాలు పరిశీలించడానికి వచ్చినటువంటి నాగిరెడ్డి ని నైరుతి రెడ్డి ని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత రైతు సమస్యల గురించి అలాగే వర్షాలు లేక.పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని .వివరించిన దేవరపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# డీజే హోరు.. రంగుల జోరు.. కేరింతల నడుమ వినాయక నిమజ్జనం

**–వడ్డీవారి వీధిలో పెద్దమ్మ దేవత వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు**
**– రూ.83,200కు లడ్డూ దక్కించుకున్న లోకేష్**



**గోరంట్ల సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని వడ్డీవారి వీధిలో డేంజర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దమ్మ దేవత వినాయక సేవా సమితి వినాయకుడి నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. వినా యకుడిని ప్రత్యేకంగా అలంకరించి పట్టణ ప్రధాన రహదారుల మీదుగా ఊరేగింపు నిర్వ హించారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, డీజే పాటలకు నృత్యాలు చేస్తూ కేరింతలతో సందడి చేశారు. భక్తుల నృత్యాలు, యువత ఉత్సాహంతో నిమజ్జన ఊరేగింపు ఉల్లాసంగా సాగింది.ఈ సందర్భంగా వినాయకుడి లడ్డూ ప్రసాదానికి నిర్వహించిన వేలంలో లోకేష్ రూ.83,200కు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం వినాయక సేవా సమితి సభ్యులు లోకేష్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

